జయహే.. లోకేశ్వరి

నెల్లూరు(బృందావనం): శరన్నవరాత్రి మహోత్సవాలను పురస్కరించుకొని నగరంలోని వివిధ ఆలయాల్లో కొలువైన అమ్మవార్లకు విశేష పూజలను మంగళవారం నిర్వహించారు. అమ్మవార్లు విశేషాలంకారాల్లో కొలువై భక్తులకు దర్శనమిచ్చారు. శ్రీదేవీ ఖడ్గమాల, అష్టోత్తర, నిత్య, సామూహిక నవావరణ పూజలు తదితరాలను విశేషంగా జరిపారు.

➡ నగరంలోని రాజరాజేశ్వరి ఆలయంలో అమ్మవారు గాయత్రిగా దర్శనమిచ్చారు. ఉభయకర్తలుగా అనపల్లి అశోక్‌కుమార్‌రెడ్డి, కొండ్రెడ్డి భరత్‌కుమార్, ఇందిరా ప్రియదర్శిని, మావూరి శ్రీనివాసరావు, భద్రావతి వ్యవహరించారు. పూజలను దేవస్థాన ప్రధానార్చకుడు సూరావఝుల రఘురామ్మూర్తి ఆధ్వర్యంలో నిర్వహించారు.

➡ రాజరాజేశ్వరి అమ్మవారిని విజయ డెయిరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. రాజరాజేశ్వరి అమ్మవారి సేవా సమితి అధ్యక్షుడు సన్నపురెడ్డి పెంచలరెడ్డి పాల్గొన్నారు.

➡ నవాబుపేటలోని భ్రమరాంబ సమేత మల్లేశ్వరస్వామి దేవస్థానంలో అమ్మవారు అన్నపూర్ణాదేవిగా దర్శనమిచ్చారు. ఉభయకర్తలుగా ఆరణి ఆదిశేషయ్య, వెంకటశేషమ్మ దంపతులు వ్యవహరించారు. ఈఓ నవీన్‌కుమార్, ధర్మకర్తల మండలి చైర్మన్ శ్రీనివాసులురెడ్డి పర్యవేక్షించారు.

➡ సింహపురి గ్రామదేవత ఇరుకళల పరమేశ్వరి దేవస్థానంలో అమ్మవారు గజలక్ష్మిగా దర్శనమిచ్చారు. ఉభయకర్తలుగా వినుకొండ సునీల్‌కుమార్, మహాలక్ష్మి దంపతులు వ్యవహరించారు. ఉభయకర్తలుగా కందికట్టు మధుసూదన్, గిరిజ దంపతులు, గొల్లపూడి సాయిపవన్ తదితరులు వ్యవహరించారు. ధర్మకర్తల మండలి చైర్మన్ శ్రీనివాసరావు, ఈఓ మల్లికార్జునరెడ్డి పర్యవేక్షించారు.

➡ మూలాపేటలోని భువనేశ్వరి సమేత మూలస్థానేశ్వరస్వామి దేవస్థానంలో అమ్మవారు త్రిపురసుందరిగా దర్శనమిచ్చారు. ఉభయకర్తలుగా ఆరుగుంట శ్రీధర్‌రెడ్డి, మహిత, మురళీకృష్ణంరాజు, అనిత దంపతులు తదితరులు వ్యవహరించారు.

➡ మూలాపేటలోని ద్రౌపదీదేవి సమేత కృష్ణ ధర్మరాజస్వామి దేవస్థానంలో అమ్మవారు శ్రీకాళీగా దర్శనమిచ్చారు. ఉభయకర్తలుగా కందుకూరు సుధీర్, సురేష్ సోదరులు వ్యవహరించారు. ధర్మకర్తల మండలి చైర్మన్ చిత్తూరు రామకృష్ణ, ఈఓ వెంకటేశ్వర్లు పర్యవేక్షించారు.

➡ స్టోన్‌హౌస్‌పేటలోని వాసవీ కన్యకాపరమేశ్వరి దేవస్థానంలో అమ్మవారు అన్నపూర్ణగా దర్శనమిచ్చారు. మూలవర్లను 600 కిలోలకుపైగా మిఠాయిలతో అలంకరించారు. ఉభయకర్తలుగా వేమూల అంజయ్య, సుశీలమ్మ, పబ్బిశెట్టి బాలసుబ్బారావు, శ్యామలమ్మ దంపతులు వ్యవహరించారు. దేవస్థాన ధర్మకర్తల మండలి గౌరవాధ్యక్షుడు ముక్కాల ద్వారకానాథ్, ధర్మకర్తల మండలి అధ్యక్షుడు శ్రీరామ్ సురేష్ పర్యవేక్షించారు.

➡ సీఎం హైస్కూల్ రోడ్డులోని ఉమామహేశ్వరస్వామి దేవస్థానంలో అమ్మవారు గాయత్రిగా దర్శనమిచ్చారు. పూజా కార్యక్రమాలను ఆలయ అర్చకుడు రామావఝుల శ్రీనివాసులుశర్మ నిర్వహించారు. ఉభయకర్తలుగా వెంకటేశ్వర్లు, శశికళ దంపతులు వ్యవహరించారు. దేవస్థాన వంశపారంపర్య ధర్మకర్త బాలాజీసింగ్, ఈఓ మల్లికార్జునరెడ్డి పర్యవేక్షించారు.


కన్యకాపరమేశ్వరి ఆలయంలో వెయ్యి కిలోల స్వీట్లతో అన్నపూర్ణాదేవి అలంకారం

➡ నవాబుపేటలోని ధర్మరాజస్వామి దేవస్థానంలో అమ్మవారు గాయత్రీదేవిగా దర్శనమిచ్చారు. ఉభయకర్తలుగా పొలంరెడ్డి వెంకటేశ్వర్లురెడ్డి, ప్రత్యూష దంపతులు వ్యవహరించారు. దేవస్థాన పునర్నిర్మాణ కమిటీ అధ్యక్షుడు మద్దూరు సుబ్బారావు, ధర్మకర్తల మండలి చైర్మన్ సాధా నాగయ్య పర్యవేక్షించారు.

➡ కోదండరామపురంలోని మహాలక్ష్మి దేవస్థానంలో అమ్మవారు అన్నపూర్ణగా దర్శనమిచ్చారు. ఉభయకర్తలుగా కాకర్ల వెంకట్రావు, శ్రీలత, ద్వారకానాథ్, లక్ష్మీనిర్మల, మాలేపాటి వెంకటకృష్ణప్రసాద్, అన్నపూర్ణ, సురేష్, అమరావతి దంపతులు వ్యవహరించారు. దేవస్థాన ధర్మకర్తల మండలి చైర్మన్ నరసింహం తదితరులు పర్యవేక్షించారు.

➡ సుజాతమ్మ కాలనీలోని అష్టలక్ష్మి మందిరంలో అమ్మవారు దుర్గాదేవిగా దర్శనమిచ్చారు. ఉభయకర్తలుగా కృష్ణచైతన్యరెడ్డి, గాయత్రి, వంశీధర్, సుమలత, మధుసూదన్‌రెడ్డి, సమత దంపతులు వ్యవహరించారు. డాక్టర్ నర్రెపల్లి అజయ్‌కుమార్ పర్యవేక్షించారు.

➡ విరాట్‌నగర్‌లోని పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి దేవస్థానంలో అమ్మవారు గాయత్రీదేవిగా దర్శనమిచ్చారు. ఉభయకర్తలుగా పాలూరు సాయిప్రసాద్‌చారి, పద్మప్రియ, బ్రహ్మానందరెడ్డి, నాగభూషణ్, అర్కాట్ గంగాధర్, అశోక్‌కుమార్‌లాల్, కరుణకుమారి దంపతులు, దేవిశెట్టి వెంకటసుబ్బయ్యశెట్టి కుటుంబసభ్యులు వ్యవహరించారు. నెల్లూరు పట్టణ విశ్వబ్రాహ్మణ సేవా సంఘ వ్యవస్థాపక అధ్యక్షుడు కందుకూరు చెంగయ్య ఆచారి పర్యవేక్షించారు.

➡ బాలాజీనగర్‌లోని సీతారామస్వామి మందిరంలో అమ్మవారు మీనాక్షిగా దర్శనమిచ్చారు. ఉభయకర్తలుగా శ్రీరాములు, అనసూయమ్మ, శ్రీనివాసరావు, సాయిలక్ష్మి, వెంకట ఆనందకిషోర్, శ్వేత దంపతులు వ్యవహరించారు. మందిర కమిటీ అధ్యక్షుడు అమరలూరు వెంకటేశ్వర్లు గుప్తా పర్యవేక్షించారు.

➡ వేదాయపాళెంలోని అయ్యప్ప దేవస్థాన ప్రాంగణంలో గల గురువాయూర్ మహావిష్ణు, మహాలక్ష్మి ఆలయంలో అమ్మవారు సంతానలక్ష్మిగా దర్శనమిచ్చారు.

➡ మహాత్మాగాంధీనగర్‌లోని కృష్ణ మందిర ప్రాంగణంలో గల వైభవలక్ష్మి ఆలయంలో అమ్మవారు ఆదిలక్ష్మిగా దర్శనమిచ్చారు. ఉభయకర్తలుగా మధు, ఆదిలక్ష్మి దంపతులు వ్యవహరించారు. మందిర ధర్మకర్త చిత్తూరు వెంకటేశ్వర్లు, కమిటీ అధ్యక్షుడు రాఘవేంద్రరావు పర్యవేక్షించారు.

➡ కంసాలివీధిలోని భ్రమరాంబ సమేత హరిహరనాథస్వామి దేవస్థానంలో అమ్మవారు ఉమామహేశ్వరిగా దర్శనమిచ్చారు. ఉభయకర్తలుగా సగటూరు నిరంజన్‌బాబు, విజయలక్ష్మి దంపతులు వ్యవహరించారు. ఈఓ ప్రసాద్‌రావు పర్యవేక్షించారు.

నెల్లూరు రూరల్: నరసింహకొండపై వెలసిన వేదగిరి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో ఆదిలక్ష్మి అమ్మవారు ధైర్యలక్ష్మిగా దర్శనమిచ్చారు. ఉభయకర్తలుగా నరసింహ లీలాకృష్ణ, హరిత దంపతులు వ్యవహరించారు. డీలర్ ఉత్తమ హోటల్ అధినేత దనుంజయరెడ్డి, టీటీడీ అర్చకుడు శ్రీనివాస దీక్షితులు, ఆలయ చైర్మన్ వేమిరెడ్డి సురేంద్రరెడ్డి, ఈఓ గిరికృష్ణ పాల్గొన్నారు.

నెల్లూరు(వీఆర్సీసెంటర్): వెంకటేశ్వరపురంలో కొలువైన వెంకటేశ్వరస్వామి దేవస్థానంలో స్వామివారు రామావతారంలో దర్శనమిచ్చారు. నగరంలోని జనహిత వాత్సల్య ఆశ్రమ బాలబాలికలు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఉభయకర్తలుగా అలిశెట్టి, ప్రవీణ దంపతులు వ్యవహరించారు. ఆలయ ప్రధానార్చకుడు సాయి భరద్వాజ, ఆలయ చైర్మన్ నాగిరెడ్డి పాల్గొన్నారు.

➡ గాంధీ గిరిజన కాలనీలోని మహాలక్ష్మి ఆలయంలో అమ్మవారు గాయత్రీదేవిగా దర్శనమిచ్చారు. ఉభయకర్తలుగా రాచగిరి లక్ష్మి, గాయత్రి, రామచంద్రయ్య, జయంతి వ్యవహరించారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేత వెంకటరమణ, అర్చకులు శేషయ్య, రవి పాల్గొన్నారు.


వెంకటేశ్వరస్వామి ఆలయంలో..


ధర్మరాజస్వామి ఆలయంలో..


అన్నపూర్ణగా మహాలక్ష్మి


అష్టలక్ష్మి మందిరంలో..


వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో..

రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం

నెల్లూరు(బారకాసు): నగరపాలక సంస్థ పరిధిలో 2024కు సంబంధించిన ఓటర్ల లిస్ట్ డ్రాఫ్ట్ రోల్, రేషనలైజేషన్, తదితర అంశాలపై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాన్ని కమిషనర్ వికాస్ మర్మత్ మంగళవారం నిర్వహించారు. కార్పొరేషన్ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ విభాగంలో నిర్వహించిన కార్యక్రమంలో ఏఈఆర్వోలు దేవీకుమార్, శ్రీనివాసులు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రతినిధులు బాల శంకర్‌రెడ్డి, రాజేష్‌రెడ్డి, బీజేపీ ప్రతినిధి నవీన్‌కుమార్ పాల్గొన్నారు.

న్యాయవాదుల విస్తృత స్థాయి సమావేశం

నెల్లూరు (లీగల్): న్యాయవాదుల సంక్షేమ నిధి స్టాంపు ధర. 20కు రద్దు చేయాలని న్యాయవాదులు కోరారు. జిల్లా కోర్టు ఆవరణలోని బార్ అసోసియేషన్ కార్యాలయంలో విస్తృత స్థాయి సమావేశాన్ని మంగళవారం నిర్వహించారు. విధులను ఈ నెల 21 వరకు బహిష్కరించాలని తీర్మానించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఉమామహేశ్వర్, ప్రధాన కార్యదర్శి సుందరయ్యయాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యుడు చేవూరి చంద్రశేఖర్‌రెడ్డి, బార్ అసోసియేషన్ మాజీ ప్రధాన కార్యదర్శి రోజారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విత్తనాలను అందుబాటులో ఉంచాలి



నెల్లూరు(సెంట్రల్): జిల్లా రైతాంగానికి సంబంధించి అన్ని రకాల విత్తనాలను అందుబాటులో ఉంచాలని జిల్లా వ్యవసాయాధికారి సుధాకర్‌రాజు పేర్కొన్నారు. నగరంలోని తన కార్యాలయంలో వ్యవసాయశాఖ అధికారులతో పాటు, విత్తనాల విక్రయదారులు, హోల్‌సేల్ డీలర్లతో మంగళవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. వర్షాలు తక్కువగా ఉంటే మినుము, పెసర, జొన్న తదితర విత్తనాలను సిద్ధంగా ఉంచాలని సూచించారు. రబీ సీజన్లో వరిని ఎక్కువగా వేస్తుంటారన్నారు. వర్షాలు ఎక్కువగా పడితే అప్పటికప్పుడు ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు వరికి సంబంధించిన విత్తనాలు సిద్ధం చేయాలని పేర్కొన్నారు.

క్లుప్తంగా

కనులపండువగా నగరోత్సవం

నెల్లూరు రూరల్: వార్షిక ఆరాధనోత్సవాల్లో భాగంగా కొత్తూరు పరిధిలోని గ్రామీకనగర్‌లో గల భగవాన్ వెంకయ్యస్వామి మందిరంలో విశేష పూజలను మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐరావత వాహనంపై కొలువుదీర్చి నగరోత్సవాన్ని జరిపారు. మందిర ధర్మకర్త నీరదమ్మ పర్యవేక్షించారు.

ఫ్లెక్సీ తెచ్చిన తంటా

నెల్లూరు(దీఆర్సీసెంటర్): ఫ్లెక్సీ జారి తీగలపై పడటంతో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. వివరాలు.. 54వ డివిజన్ జనార్దన్‌రెడ్డికాలనీలో గల టిడ్కో గృహ సముదాయంలో ఓ భవనం పైనుంచి ఫ్లెక్సీ కట్టుతుండగా, అది జారి పక్కనే ఉన్న 11 కేవీ విద్యుత్ తీగలపై పడింది. దీంతో ఆ ప్రాంతంలో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. సమాచారం అందుకున్న అసిస్టెంట్ లైన్‌మెన్ సుధాకర్ మఱన స్థలానికి చేరుకొని ఆకలిక్షంపై ఫ్లెక్సీని తొలగించి సరఫరాను పునరుద్ధరించారు.

రాష్ట్ర ప్రభుత్వ పింఛనర్ల సర్వసభ్య సమావేశం రేపు

నెల్లూరు(బృందావనం): రాష్ట్ర ప్రభుత్వ పింఛనర్ల అసోసియేషన్ సర్వసభ్య సమావేశాన్ని భక్తవత్సలనగర్‌లోని పింఛనర్ల సంక్షేమ సంఘ భవనంలో గురువారం సాయంత్రం నిర్వహించనున్నామని అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గౌస్, ఎస్‌వీఎస్ మూర్తి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. వివిధ అంశాలపై చర్చించనున్నామని, సమావేశానికి హాజరు కావాలని కోరారు.

యూటీఎఫ్ స్వర్ణోత్సవ జ్ఞాపిక ఆవిష్కరణ

నెల్లూరు(టౌన్): సీపీఎస్ రద్దు, పాత పింఛన్ విధాన పునరుద్ధరణ కోసం యూటీఎఫ్ ఆధ్వర్యంలో నిరవధిక దీక్షలను చేపట్టనున్నామని యూనియన్ రాష్ట్ర కార్యదర్శి నవకోటేశ్వరరావు పేర్కొన్నారు. అన్నమయ్య సర్కిల్‌లోని యూటీఎఫ్ కార్యాలయంలో ఆఫీస్ బేరర్ల సమావేశాన్ని మంగళవారం నిర్వహించారు. అనంతరం యూటీఎఫ్ స్వర్ణోత్సవ జ్ఞాపికలను ఆవిష్కరించారు. జిల్లా గౌరవాధ్యక్షుడు వెంకటేశ్వర్లు, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు శేషు, రంగసుబ్బరాయుడు, సహాధ్యక్షుడు అక్బర్, కార్యదర్శులు శివప్రసాద్‌రావు, నాగిరెడ్డి, డ్రాయింగ్‌బాబు, బాజావలీ, సురేంద్రబాబు, రవిబాబు, రాఘవయ్య తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలి

• ఎమ్మెల్యే అనిల్‌కుమార్

నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట): అభివృద్ధి, సంక్షేమాలతో ప్రజల్లోకి వెళ్లాలని నెల్లూరు నగర ఎమ్మెల్యే అనిల్‌కుమార్ పేర్కొన్నారు. నగరంలోని 6, 7, 8వ డివిజన్లకు సంబంధించిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు, కార్యకర్తలతో ఆత్మీయ సమావేశాన్ని ఓడ్‌హౌస్ సంఘంలోని తప్పా రంగయ్య కళ్యాణ మండపంలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. సర్వేపల్లి కాలువకు ఇరువైపులా రిటైనింగ్ వాల్ నిర్మాణంతో పాటు కాలువగట్టుపై నివసిస్తున్న వారికి ఇబ్బందుల్లేకుండా చర్యలు చేపడుతున్నామని వివరించారు. విద్య,


మాట్లాడుతున్న అనిల్‌కుమార్

వైద్య రంగాలకు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అధిక ప్రాధాన్యమిస్తున్నారని తెలిపారు. కార్పొరేటర్లు మద్దినేని మస్తానమ్మ, కిన్నెర మాల్యాద్రి, ముగ్గళ్లపల్లి కామాక్షిదేవి తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్సీపీలో సముచిత స్థానం

• ఎంపీ ఆదాల ప్రభాకర్‌రెడ్డి

నెల్లూరు రూరల్: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికీ సముచిత స్థానాన్ని కల్పిస్తామని ఎంపీ, పార్టీ నెల్లూరు రూరల్ నియోజకవర్గ సమన్వయకర్త ఆదాల ప్రభాకర్‌రెడ్డి పేర్కొన్నారు. సౌత్‌మోపూరుకు చెందిన 50 దళిత కుటుంబాలు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో మంగళవారం చేరాయి. నగరంలోని ఎంపీ నివాసంలో పార్టీ నేత వెదిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా వీరికి పార్టీ కండువాలు కప్పి ఎంపీ సాదరంగా ఆహ్వానించారు. విజయ డెయిరీ చైర్మన్ రంగారెడ్డి, రైల్వే బోర్డు సభ్యుడు స్వర్ణా వెంకయ్య,


పార్టీలో చేరిన వారితో ఆదాల ప్రభాకర్‌రెడ్డి

ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు పాలకీర్తి రవి, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి వేలూరు శివసునీల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పక్కాగా జగనన్న ఆరోగ్య సురక్ష అమలు

నెల్లూరు(బారకాసు): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నగరపాలక సంస్థ పరిధిలో పక్కాగా అమలు చేయాలని కమిషనర్ వికాస్ మర్మత్ ఆదేశించారు. నగరంలోని ఎస్టీటీ కాలనీ, సంజయ్‌గాంధీనగర్ ప్రాంతాల్లో మంగళవారం ఏర్పాటు చేసిన వైద్య శిబిరాలను ఆయన తనిఖీ చేశారు. ఆదనపు కమిషనర్ శర్మద, ఎంహెచ్‌ఓ వెంకటరమణ, టీపీఆర్వో ప్రసాద్ పాల్గొన్నారు.

• జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం పేదలకు వరమని ఆదనపు కమిషనర్ శర్మద పేర్కొన్నారు. నగరంలోని రాజాగారివీధి, కపాడిపాళెం, జేఎన్నార్ కాలనీ, వెంగమాంబ వీధి, అల్లీపురం ప్రాంతాల్లో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరాలను ఆమె పరిశీలించారు. వైద్యాధికారి జీజియాబాను, యూపీహెచ్‌సీ వైద్యులు లక్ష్మీమానస, సాయిచిన్మయి, బలరామ్‌నాయక్, జయంతి, దినేష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నెల్లూరు(దీఆర్సీసెంటర్): జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి విశేష స్పందన లభిస్తోందని కార్యక్రమ నెల్లూరు నగర ప్రోగ్రామ్ ఆఫీసర్ ప్రసాద్ పేర్కొన్నారు. జనార్దన్‌రెడ్డి కాలనీలోని వైఎస్సార్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. 242 మందికి వైద్య పరీక్షలు చేసి మందులను అందజేశారు. 84 మందికి నేత్ర పరీక్షలు నిర్వహించారు, 56 మందికి కళ్లద్దాలు అవసరమని నిర్ధారించారు. శస్త్రచికిత్సలు అవసరమైన


మాట్లాడుతున్న వికాస్ మర్మత్

ముగ్గురికి ఆరోగ్యశ్రీ ద్వారా చేయించనున్నామని ప్రసాద్ తెలిపారు. బాలకంటర్‌రెడ్డి, కార్పొరేటర్ షఫియాబేగం, కార్పొరేషన్ కో ఆప్షన్ సభ్యుడు జమీర్ అహ్మద్, నేతలు ముజీర్, దస్తా ప్రకాష్, జంషీద్, ఖాజాబాబా, వైద్యాధికారి దేవకుమార్ తదితరులు పాల్గొన్నారు.

నెల్లూరు రూరల్: జగనన్న ఆరోగ్య సురక్షను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని రూరల్ ఎంపీపీ విజయ్‌కుమార్ పేర్కొన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని కాకుపల్లిలో నిర్వహించారు. పలువురికి వైద్య పరీక్షలు చేసి మందులను అందజేశారు. డీఎల్‌డీఓ వసుమతి, రూరల్ ఇన్‌చార్జి ఎంపీడీఓ శైలేంద్రకుమార్, అల్లీపురం పీహెచ్‌సీ వైద్యుడు నాయక్, సర్పంచ్ కోమారు సుభాషిణి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు కోమారు శేషయ్య, లుగ్గెస్, రాధయ్య, రమణయ్య, వేణు, మహేంద్రరెడ్డి, కలివెలపాళెం సర్పంచ్ మధుసూదన్‌రెడ్డి, సొసైటీ అధ్యక్షుడు వీరరాఘవరెడ్డి పాల్గొన్నారు.